


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 14 మే 2025



ఈతకు వెళ్లి మల్లెపల్లె చెరువులో ఐదు మంది

# చిన్నారులు గల్లంతు

**ఒకరి మృతదేహం లభ్యం - మరికొందరి కోసం గాలింపు**



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారి మఠం మండలం మల్లెపల్లె గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది మల్లెపల్లెలోని స్థానిక చెరువులో మధ్యాహ్న సమయంలో ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారులు తరుణ్, చరణ్, పార్థు, హర్ష, దీక్షిత్ గల్లంత య్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, సీఐ శివశంకర్, ఎస్సై శివప్రసాద్ తమ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాలతో చెరువులో చిన్నారుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు చెరువు గట్టు పైన చిన్నారులు విడిచిన దుస్తులు ఉండడం రాత్రి సమయమైనా ఆచూకీ లభించకపోవడంతో చిన్నారులు మునిగిపోయి ఉంటారని అందరూ భావిస్తున్నారు. ఈ సంఘటనతో తల్లి దండ్రులు గ్రామ ప్రజలు సుఖసంద్రంలో మునిగిపోయారు.

ఆకాల వర్షం

# అపార నష్టం



**రైతన్న పై మరోసారి ప్రకృతి కన్నెర్ర**

**ఈదుర గాలులకు నేలకొరిగిన అరటి చెట్లు**

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వైపరీత్యం కారణంగా అన్నదాతకు మరొకసారి నష్టం వాటిల్లింది. పులివెందుల నియోజకవర్గంలో కొన్ని నెలల క్రితం ఈదురుగాలులకు అరటి చెట్లు నేలకొరిగిన విషయం మరవకముందే సోమవారం మరొకసారి అరటి రైతన్న పై ప్రకృతి కన్నెర్ర చేసింది. మండలంలోని ఈ కొత్త పల్లె, నల్లపురెడ్డి పల్లె, మొట్నూతల పల్లె, ఎర్రబల్లి, బ్రాహ్మణపల్లె తదితర గ్రామంలో సోమవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు భారీ వర్షానికి అరటి చెట్లు నేలకొరిగాయి. వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలు ఈదురుగాలు రావడంతో పంట నేల కొరగడంతో చేసిన అప్పులు ఎలా తీరుతాయి రా దేవుడా అని రైతులు బాధ వర్ణనాతీతంగా మారింది. పంట చేతికొచ్చే సమయానికి ఈ విధంగా జరిగితే రైతన్నలకు ఆత్మహత్యలే శరణ్యమని రైతన్నలు లబోదిబో మంటున్నారు. ప్రభుత్వం రైతన్నలను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**
**మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి**

సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటి రైతుల వివరాలను అధికారులచే సేకరిస్తున్నామని మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతు వివరాలను మంగళవారం ఉదయం నుంచి పొలాలలో తిరుగుతూ సేకరిస్తున్నామన్నారు. వారు సేకరించిన రైతుల పేర్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, వారిని ఆదుకునేందుకు కృషి ... మిగతా 2పేజీలో

టీచర్ల బదిలీల..

# గందరగోళం!



**ఇంకా..విడుదల కానీ నోటిఫికేషన్ జీవో**

- ఈ నెల 15 నుంచి ప్రక్రియ మొదలు?
- ఇప్పటికే కోర్టును ఆశ్రయించిన ఉపాధ్యాయ సంఘాలు
- వివరాల సేకరణలో విద్యాశాఖ అధికారులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు సర్వం సిద్ధమైందని ప్రభుత్వం చెబుతోంది. ఈ నెల 15 నుంచి ఆన్‌లైన్ ద్వారా ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. సర్వీసుకు ప్రామాణిక తేదీగా మే 31ని నిర్ణయించింది. హైకోర్టు ఆదేశాలతో అంధ టీచర్లకు బదిలీల నుంచి మినహాయించారు. ఆమేరకు సోమవారం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుందని మొదట ప్రకటించారు. కానీ ఇంత వరకు జీవో విడుదల కాలేదు. ఇంకా బదిలీల జాబితాలో చేరేదెవరు వంటి విషయాలపై విద్యాశాఖ అధికారులు వివరాల సేకరణలో బిజీగా ఉన్నారు. మరోవైపు బదిలీ ప్రక్రియలో కొన్ని అంశాలకు సంబంధించి ప్రాధాన్యతపాయింట్లు ఇవ్వలేదని ఉపాధ్యాయ సంఘాలు కోర్టును ఆశ్రయించాయి. దీనిపై నేటి వరకు ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. దీంతో ఉపాధ్యాయ బదిలీలపై కొంత గందరగోళం కనిపిస్తోంది. ఈ పర్యాయం కడప జిల్లాకు సంబంధించి తప్పని సరి బదిలీల కింద 1800 మంది దాకా ఉండవచ్చని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

ఈనెల 15 నుంచి రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలు జరగనున్నాయి. ఆమేరకు ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ, బదిలీల ఉత్తర్వులను ప్రభుత్వం త్వరలో విడుదల చేసింది. రాష్ట్రంలో బదిలీల చట్టం ప్రకారం మొదటిసారి ఈ ప్రాసెస్ నిర్వహించనున్నారు. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ కొంతమంది అంధ ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించగా స్టేటస్‌కో విధించింది. దీంతో అంధ ఉపాధ్యాయుల పోస్టులకు సంబంధించిన బదిలీలను మినహాయించి, మిగతా వాటికి ప్రక్రియ పూర్తి మిగతా 2పేజీలో

## ఆదర్శపాఠశాలల జీవో విడుదల..

2025-26 విద్యాసంవత్సరం నుంచి విద్యాశాఖలో కీలక సంస్కరణలకు సంబంధించి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం రెండు రోజుల క్రితం జీవో విడుదల చేసింది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో 117 రద్దు చేసి ఆదర్శపాఠశాలల ఏర్పాటు దిశగా అడుగులేస్తోంది. కొత్త విధానంలో 1 నుంచి 5 తరగతులు ఉండే పాఠశాలల్లో క్లాస్‌కు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా..50 మంది విద్యార్థులున్న పాఠశాలలను ఆదర్శపాఠశాలలుగా గుర్తించనున్నారు. 3,4,5 తరగతులను గతంలోలా కాకుండా ప్రాథమికోన్నత పాఠశాలు కాకుండా తిరిగి వెనక్కితెచ్చి ప్రాథమిక పాఠశాలల్లో వీలినం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బేసిక్ ప్రైమరీ స్కూళ్ళను కూడా కొనసాగించనున్నారు. ఇక 6 నుంచి 10వరకు ఉన్నతపాఠశాలలను కొనసాగిస్తారు. ఆదర్శపాఠశాలలు, శాటిలైట్ పౌండేషన్, ప్రీస్కూల్స్, ప్రాథమిక, ప్రాథమికోన్నత ఇలా తొమ్మిది రకాల పాఠశాలలను ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు తెలుస్తోంది.

మహానాడుకు ...

# పటిష్ఠ భద్రత

**ప్రత్యేక సమీక్ష నిర్వహించిన పోలీస్ శాఖ**

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

ఈ నెల 27, 28, 29 తేదీలలో చింతకొమ్మదిన్నె పి.ఎస్ పరిధిలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు మిగతా 2పేజీలో



# బదిలీల గందరగోళం!

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని విద్యాశాఖ భావిస్తోంది. ఆప్షన్స్ పెట్టుకునేందుకు మాత్రం వారికి అవకాశం కల్పిస్తున్నారు. హైకోర్టు తీర్పునకు లోబడి అంధ ఉపాధ్యాయుల బదిలీలు తర్వాత నిర్వహించనుంది. విడాకులు తీసుకున్న వారికి బదిలీల్లో ప్రాధాన్య పాయింట్లు ఇవ్వలేదని మరికొంతమంది కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇంతవరకు ఎలాంటి ఆదేశాలూ రాలేదు. మొత్తంగా బదిలీల ప్రక్రియ ఈ నెల 15వ తేదీ నుంచి చేపట్టాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే ఇంత వరకు ప్రభుత్వం ఎటువంటి నోటిఫికేషన్ విడదుల చేయలేదు. దీంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన గందరగోళం కనిపిస్తోంది. మొదట ప్రధానోపాధ్యాయులను బదిలీ చేయనున్నారు. దాంతో ఖాళీ అయిన స్థానాలు, కొత్తగా అవసరమయ్యే వాటిల్లో స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పిస్తారు. తర్వాత మిగతా ప్రక్రియ ఉంటుంది. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల అవసరాల మేరకు సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు కల్పిస్తారు. కాకపోతే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల అవసరం చాలా తక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఎస్జీటీలకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పిస్తారు. కొంతమంది సబ్జెక్టు టీచర్లకూ ఆదర్శ పాఠశాలల హెచ్ఎంలుగా అవకాశం ఇవ్వనున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాల వారీగా ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టును విద్యాశాఖ సిద్ధం చేసింది. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన జీఓ 117కు ప్రత్యామ్నాయంగా ఇప్పటికే పోస్టుల హేతుబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేశారు. బదిలీలను ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తారు. మే 31వ తేదీ నాటికి 8 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు, అయిదేళ్ల సర్వీసు పూర్తయిన హెచ్ఎంలను తప్పనిసరిగా బదిలీ చేయనున్నారు. రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారూ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. కాగా, గరిష్ఠ సర్వీసు పూర్తయి బదిలీల్లో స్టేషన్ల ఎంపికకు ఆప్షన్స్ ఇవ్వకపోతే ప్రక్రియ పూర్తయిన తర్వాత మిగిలిన స్థానాలకు బదిలీ చేస్తారు. అవసరమైతే చర్యలు కూడా తీసుకుంటారు. ఆదర్శ పాఠశాలలకు ఈ చట్టం నుంచి మినహాయించారు. మే 31వ తేదీ నాటికి 2 సంవత్సరాల సర్వీసు మాత్రమే ఉండే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు బదిలీల నుంచి మినహాయించారు. కావాలనుకుంటే వారూ దరఖాస్తు చేసుకునేలా వెసులుబాటు కల్పించారు.

**కడప జిల్లాలో ఉపాధ్యాయుల వివరాలు..**

కడప జిల్లాలో మొత్తం 9706 మంది ఉపాధ్యాయులు విధుల్లో ఉన్నారు. వీరిలో ఎంపీపీ, జడ్పీ స్కూళ్ల పరిధిలో 9016 మంది, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో 177, మున్సిపాలిటీల పరిధిలో 513 మంది కలిపి 9706 మంది ఉన్నారు. ఇందులో తప్పని సరి బదిలీలకు సంబంధించి 1800 మంది ఉపాధ్యాయులు ఉండవచ్చని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. పాఠశాలల పునఃప్రారంభం నాటికి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. జిల్లాలో ఈ ఏడాది మే నెలాఖరు వరకు ఉన్న అన్ని ఖాళీలను బదిలీల్లో చూపుతారు. 2020 మే 31కు ముందు పాఠశాలల్లో చేరిన హెచ్ఎంలకు ఐదేళ్లు అదే పాఠశాలల్లో విద్యా సంవత్సరాలు పూర్తవుతు న్నందున తప్పని సరిగా బదిలీ కావాల్సి ఉంటుంది. అలాగే 2017 మే 31కి ముందు పాఠశాలల్లో చేరిన ఎస్ఏటీ, స్కూల్ అసిస్టెంట్లకు ఎనిమిది సంవత్సరాలు పూర్తవుతున్నందున తప్పని సరిగా బదిలీ కావాలి. అయితే 2027 మే నెలాఖరులోపు ఉద్యోగ విరమణ చేసే ఉపాధ్యాయులకు బదిలీల నుంచి మినహాయింపు ఉండే అవకాశం ఉంది. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా అన్ని క్యాడర్లకు సంబంధించి 9706 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు.

## అకాల వర్షం..అపార నష్టం..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామన్నారు. పంట నష్టపోయిన అరటి రైతుల వివరాలను పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, వారి పేర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేస్తామన్నారు.

**వర్షాలకు దెబ్బతిన్న అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**రైతుకు ప్రభుత్వం ఎకరాకు 50,000 ఇవ్వాలి**
**పులివెందుల కాంగ్రెస్ ఇన్‌చార్జి ధ్రువ కుమార్ రెడ్డి,**
**మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్ రెడ్డి**



పులివెందుల మండలం పరిధిలోని ఎర్రబల్లి, కొత్తపల్లి గ్రామాలలో సోమవారం అర్ధరాత్రి కురిసిన వర్షాలకు ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటి పంటలను పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి ధ్రువ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డిలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. అరటిదెబ్బతిన్న ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తపల్లి పంచాయతీలోని రైతు రామాంజనేయులు యాదవ్ మూడు ఎకరాల అరటి తోట పూర్తిగా దెబ్బతినిందని దాదాపు అతను 3 లక్షల రూపాయలు ఖర్చు చేశారని వారన్నారు. అరటిపంట దెబ్బ తిన్న రైతు రామాంజనేయులుతో వారు మాట్లాడి పంటకు పెట్టుబడి ఎంత అయిందని వివరాలు కనుక్కున్నారు. రైతులకు పంట చేతికి వచ్చే సమయానికి ఇప్పటికి మూడోసారి ఇలా జరుగుదమని వారన్నారు. హెక్టారుకు రూ. 30 వేలు ఇస్తే రైతులకు సరిపోదని, ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలన్నారు. ఒక నెల ఉంటే రైతుల చేతికి పూర్తి పంట వచ్చే సమయానికి ఇలా జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. అనంతరం వారు శరవాణి ద్వారా తాసిల్దార్‌తో మాట్లాడి దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, విజయ్, వినయ్, సాయి, సప్తగిరి రెడ్డి, కొమ్ము రాజ్ కుమార్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహానాడుకు పటిష్ట భద్రత

(మొదటి పేజీ తరువాయి)



పలువురు వి.ఐ.పిలు హాజరు కానున్న నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులో ఎస్.ఎస్.జి ఎస్.పి ఆరిఫ్ హాఫీజ్, ఎస్.ఎస్.జి డైరెక్టర్ నచికేత్ విశ్వనాథ్, ఎస్.ఎస్.జి ఎస్.పి జి.హెచ్ భద్రయ్యలతో కలిసి జిల్లాలోని పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్.సుధాకర్, కడప డీఎస్పీ జి.వెంకటేశ్వర్లు, ఏ.ఆర్.డి.ఎస్.పి కె.శ్రీనివాస రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ లు దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.పురు షోత్తం రాజు, జిల్లాలోని సి.ఐలు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ మరియు భారత్ - పాకిస్తాన్ కు జరిగిన యుద్ధంలో అమరులైన భారత్ వీర జవాన్లకు నివాళులు అర్పించడం జరిగింది. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు పోరుమామిళ్లలో పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండు వరకు శాంతియుత ర్యాలీని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఏనమల సుధాకర్ నాయుడు జాతీయ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుండి కాలినడకన ఆర్టీసీ బస్టాండ్ వరకు దేశభక్తి నినాదాలతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ అధికారులు జవాన్లు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మానవ హక్కుల సంఘాలు, డాక్టర్స్, సత్య సాయి ధ్యాన మండలి, ఆర్యవైశ్య సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పెన్షనర్స్ అసోసియేషన్, అంగన్వాడీ అధికారులు మరియు సిబ్బంది, పురప్రముఖులు, ప్రజలు దేశభక్తితో పాల్గొని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి భారత్ మాతాకీ జై అంటూ



నినాదాలు చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన ఇద్దరి వీర నారీమణులకు నీరాజనాలు పలికారు. అనంతరం దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.

## చెరుకు రసం... తీర్చును వేసవి తాపం

### చెరుకు రసంతో ఎన్నో ప్రయోజనాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** చెరుకు రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది.

**చెరుకు రసం యొక్క ప్రయోజనాలు:**

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: చెరుకు రసంలో విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:**

ఇది జీర్ణవ్యవస్థను ఉత్తమంగా పనిచేసేలా చూస్తుంది మరియు మల బద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది.

**శరీరాన్ని చల్లపరుస్తుంది:**

చెరుకు రసం తాగడం వల్ల శరీర వేడి తగ్గుతుంది, ఇది ఎండాకా లంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**శక్తిని అందిస్తుంది:**

చెరుకు రసంలో గ్లూకోజ్ మరియు ఇతర పోషకాలు ఉంటాయి, ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.

**కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది:**

చెరుకు రసం తాగడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది మరియు కామెర్ల వంటి సమస్యలను నివారిస్తుంది.

**దంతాలను బలంగా చేస్తుంది:**

ఇది దంతాల ఎనామెల్‌ను బలోపేతం చేయడంలో సహాయప డుతుంది.

**బరువును నియంత్రిస్తుంది:**

చెరుకు రసం బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది మరి యు బరువు తగ్గించాలనుకునేవారికి ఒక మంచి ఎంపిక.



**రక్తహీనతను నివారిస్తుంది:**

చెరుకు రసం రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది.

**చర్మాన్ని కాపాడుతుంది:**

చెరుకు రసంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని తేమగా ఉంచి, మృదువుగా మరియు ప్రకాశవంతంగా మార్చడానికి సహాయపడ తాయి.

**వ్యాయామం తర్వాత అలసటను తగ్గిస్తుంది:**

ఇది వ్యాయామం తర్వాత అలసట నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. కాగా డయాబెటిస్ ఉన్నవారు చెరుకు రసాన్ని పరిమితంగా తీసుకోవాలి, ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. చెరుకు రసాన్ని తాజా మరియు శుభ్రమైన రసం తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని సందర్భాల్లో, చెరుకు రసం కొన్ని వ్యక్తిగత ఆరోగ్య సమస్యలను మరింత తీవ్రం చేయవచ్చు.

## గంగా రాజరాజేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామివారి వసంతోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వర ఆలయంలో నవాహ్నిక దీక్షతో అనగా తొమ్మిది రోజుల దీక్షతో జరుగునటువంటి శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా పదవ రోజు మంగళవారం స్వామి వారికి వసంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు, గవ్యాంతర పూజలు, మండప పూజలు, దీక్షా హెూమాలు, గ్రామ బలిహరణ, ప్రాయశ్చిత్త హెూమాలు, మహా పూర్ణాహుతి, అన్న ప్రసాద వితరణ, వసంతోత్సవం, త్రిశూల స్నానం, కలశ ఉద్వాసన, స్వామి అమ్మవార్ల మెరవని, సాయంత్రం శ్రీ గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వర స్వామి అశ్వ వాహనం పై ఉత్సవ మూర్తులు పురవీధులలో మెరవని, ధ్వజారోహణం, మూకబలి, స్థానిక వైఎంఆర్ కాలనీ నృత్య తరంగిణి ఫైన్ ఆర్ట్స్అకాడమీ కళాకారులచే కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన మాస్టర్ శ్రావణ్ కుమార్, నాగరాజు వారిచే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని అమ్మవారినీ దర్శించి కార్యక్రమాలు తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే. రామచంద్రాచార్యులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

## బాలల హక్కుల రక్షణ, పోక్సో చట్టం గురించి అవగాహన కార్యక్రమం

### చట్టాల గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలి
### దువ్వూరు-2 మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తరపున కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో దువ్వూరు 2 మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత ఆధ్వర్యంలో కిషోరి బాలికలకు, మహిళలకు బాలల హక్కుల రక్షణ మరియు ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్వేతా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే బాలల హక్కులు, బాలల చట్టాలు,బాలికల ఉన్నత విద్యపై పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మరియు ఫోక్సో చట్టం గురించి సవివరంగా వివరించడం జరిగింది. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఇవి అనేక అనర్థాలకు దారితీస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కవిత, రూహ, కిషోరీ బాలికలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లారీ బోల్తా



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నలపరెడ్డిపల్లి క్రాస్ రింగ్ రోడ్డు వద్ద అదుపుతప్పి లారీ బోల్తా పడిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే మంగళూరు నుండి ఐసిఎల్ కు ఎర్ర మట్టిని తీసుకెళ్తున్న 18 టైర్ల లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 కి ఫోన్ చేసి అంబులెన్స్ లో వైద్య చికిత్సల కోసం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని లారీ బోల్తా పడిన సంఘటన విషయాలపై విచారణ చేస్తున్నామని తెలిపారు

## 15 రోజులుగా సమ్మె చేస్తున్న సిహెచ్‌ఓల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు డిమాండ్




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా నిరవధికంగా సమ్మెలో ఉంటు పోరాడుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను మానవతా దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి,జిల్లా కోశాదికారి లక్ష్మిదేవి, మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.వెంకట సుబ్బయ్యలు ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్) అసోసియేషన్ ఏపీ ఎంసీఏ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సిహెచ్‌ఓలు పోరాడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ఆరు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని, జాబ్ చార్ట్ రూపొందించాలని, బకాయిలు లేకుండా వేతనాలు, అద్దె చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సమూహాలకు ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వ చట్టాలను అమలు చేయాల్సిన మంత్రి తాము రూపొందించిన చట్టాలను అవహేళన చేస్తూ మీ వల్ల ఉపయోగం లేదు తొలగిస్తే రూ.500 కోట్లు మిగులుతుందని బాధ్యత రాహిత్యంగా మంత్రి అనడం సరైనది కాదని తెలిపారు. మహిళలన్న విచక్షణ మరిచిపోయి మంత్రి చేసిన వ్యాఖ్యానం దారుణమని విమర్శించారు. చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయమని కోరడమే వారు చేసిన నేరమా అని ప్రశ్నించారు.

## కలసపాడు ఆర్‌సిఎం చర్చి క్యాంపస్‌లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు, ఫాదర్ సామెల్ పౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 130 మంది విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఏర్పాటు చేశామని చర్చి ఫాదర్ కొత్తపల్లి మనోహర్ అన్నారు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను గురువిద్యాలయం నుండి వచ్చిన బ్రదర్స్ తో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. కనుక తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకొని మీ పిల్లలను ఇంటి వద్ద ఉంచుకోకుండా సమ్మర్ క్యాంపులో ఉండే విధంగా సహకరించాలని అన్నారు. సమ్మర్ క్యాంపు వచ్చి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం దాతల సహాయముతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంగళవారం శిక్షణకు విచ్చేసిన విద్యార్థులందరికీ మార్కాపురం ఫాదర్ సగిలి థామస్, ఇతర దేశంలో ఉన్న మరియా వారి మిత్రబృందం కలసి విద్యార్థులకు సంపూర్ణ పౌష్టిక భోజనహారాన్ని ఏర్పాటు చేశారు.

## సైనికులకు దైవబలం చేకూరాలి



**కడప, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ ద్వారా విజయం సాధించిన సైనికులు దేశ నాయకత్వానికి దైవ బలం చేకూరాలని తమిళనాడులోని పలముదిర చోళయ్ పుణ్యక్షేత్రంలో కడప జిల్లా జనసేన నాయకులు జివి రమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మురుగన్ స్వామికి అర్చన అభిషేకాలు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పర్యవేక్షణలో జన శ్రేణులతో కలిసి ఈ పూజలు నిర్వహించామన్నారు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సువిశాల దృక్పథంతో ఇచ్చిన పిలుపును అనుసరించి ఈ కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు ఈ పూజా కార్యక్రమంలో జనసేన నాయకులు రామ్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## వెలిదండ్ల గ్రామంలో బండలాగు పోటీలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని వెల్లిదండ్ల గ్రామంలో శ్రీ శ్రీదేవి, భూదేవి, శ్రీ వరదరాజ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మరుసటి రోజు అయిన మంగళవారం ఉదయం 9:30 గంటల నుండి ఆ గ్రామంలో బండలాగు పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ బండలాగు పోటీలకు దాదాపు ఇతర జిల్లాల నుంచి 9 గంటల ఎద్దులు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఉదయం నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ బండలాగు పోటీలలో ఒకటవ బహుమతి లక్ష్మయ్య చౌదరి, పెద్ద గోటిపాడు గుంటూరు జిల్లా వారి ఎద్దులు 4,879.7 అడుగులు బండలాగాయి. వీరికి రూ. 60 వేలు మొదటి బహుమతి సాధించాయి. రెండవ బహుమతి విష్ణువర్ధన్ రెడ్డి, బాలయ్య గారి పల్లె, కడప జిల్లా వారి ఎద్దులు 4026.5 అడుగులు బండలాగాయి. వీరికి రెండవ బహుమతిగా రూ.40,000 వేలు సాధించాయి. మూడవ బహుమతిగా విశ్వనాథరెడ్డి తిప్పయ్య గారి పల్లె కడప జిల్లా, వీరి ఎద్దులు 4,000 అడుగులు బండలాగాయి. వీరికి మూడో బహుమతిగా రూ.30 వేలు అందించారు. నాలుగవ బహుమతిగా వెంకట సాయి భవిత్ రెడ్డి, పొద్దుటూరు,కడప జిల్లా, వీరి ఎద్దులు 3032.8 అడుగులు బండలాగాయి. వీరికి రూ.20 వేలు సాధించాయి. ఐదవ బహుమతిగా క్రాంతి చౌదరి చింతలపల్లె సత్య సాయి జిల్లా,3032.8 అడుగులు బండలాగాయి. వీరికి రూ. 15 వేలు అందించారు. ఆరవ బహుమతి రామ సుబ్బారెడ్డి రంగోరుపల్లె కడప జిల్లా2903.10 అడుగులు లాగాయి. వీరికి రూ.10 వేలు అందించారు. ఏడవ బహుమతి చంద్రశేఖర్, మర్తాడు గ్రామం సత్య సాయి జిల్లా, 1609 అడుగులు లాగాయి. వీరికి రూ.8 వేలు అందించారు. ఎనిమిదవ బహుమతి ఆనంద రెడ్డి మదూరు మరియు తొండూరు, కడప జిల్లా,1600 అడుగులు లాగాయి. వీరికి రూ.5000 వేలు అందించారు. ఆపైన బండలాగు ఎద్దుల వారికి ప్రతి ఒక కాడికి రూ.5000 వేలు అందించారు. నైటు గజ్జ పూజ పలకల కోలన్న ఆ గ్రామ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి తండోపతండాలుగా ఎద్దుల పోటీలు చూసేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటల సాగుకు ప్రణాళిక అవసరం

### మండల వ్యవసాయ అధికారిణి నాగార్చల




**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ పంటల సాగులో రైతులు నిర్దిష్టమైన ప్రణాళిక ఏర్పాటు చేసుకుని దానిప్రకారం ముందుకెళ్లాలని రైతులకి మండల వ్యవసాయ అధికారిణి నాగార్చల సూచించారు. మంగళవారం నాడు ఖాజీపేట మండలం కొత్త నెల్లూరు గ్రామంలో ఖరీఫ్ పంటల ప్రణాళిక లో భాగంగా మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున మరియు పంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏవో రైతులకు పలు సూచనలు చేశారు. ముందుగా మహిళా సంఘాలు మరియు రైతులతో ర్యాలీ చేసి అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి రైతుకి ఆర్ఎండిఎస్ పట్ల అవగాహన కల్గించి వాటిని తప్పనిసరిగా వేయాలి అని వివరించారు. సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ముందుకు వెళ్లే విధంగా ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం పట్ల రైతు ఆసక్తి ఏర్పరచుకోవాలని, విషతుల్యమైన రసాయన ఎరువులు మందుల వాడకం తగ్గించాలని సూచించారు. టిఆర్పి మేరీ కషాయాలు మరియు ద్రావణాల గురించి వివరించారు . సమావేశంలో మండల వ్యవసాయ అధికారిణి నాగార్జున, పంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్, వెలుగు సిసి దశరథ, ఎల్ఐ మేరీ, ఐఆర్పిపి ప్రశాంతి, రైతులు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.


# అగ్రహారంలో ఘనంగా నత్తడ్ షావలి ఉరుసు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** వేసవి కాలం నిత్యం తిరునాళ్ళ, జాతర్ల కాలం. ఉగాది తర్వాత గ్రామాల్లో వరుసగా జాతరలు, తిరునాళ్ళలు నిర్వహించే సమయమిది. ఈ మధ్య అంకాలమ్మ తిరునాళ్ళ, పుష్పగిరి తిరునాళ్ళ, నిన్న సుంకేసుల గ్రామంలో మొలకల పూర్ణిమ తిరుణాల, గత రెండు రోజుల నుండి ఖాజీపేట మండలం కె.అగ్రహారం గ్రామంలో శ్రీ హజరత్ ఖాజా సయ్యద్ షా నత్తడ్ షావలి ఉరుసు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా నిర్వహిస్తున్న వృషభరాజములకు బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏపీ ఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఖాజీపేట ఎంపీటీసీ జంగిటి శివప్రసాద్, కమిటీ వారు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతిగా 40,000 రూపాయలు, రెండవ బహుమతి 30 వేల రూపాయలు, మూడో బహుమతి 20000, నాలుగో మతి 10000, ఐదవ మహతి 5000 రూపాయలను విజేతలకు అందించడం జరిగింది.

## వైభవంగా ముగిసిన వల్లెలవారి పల్లి నరసింహస్వామిస్వామివారి బ్రహ్మోత్సవాలు..!

### ముగింపు సందర్భంగా బండలాగుడు పోటీలు



బద్వేలు, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో గోపవరం మండలం వల్లెరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు స్వామి వారికి వసంతోత్సవ కార్యక్రమం మరియు పూలంగి సేవ కార్యక్రమం పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజాది కార్యక్రమాలు తిలకించారు. స్వామివారిని పూలంగి సేవ కైంకర్యం గుర్రంపాటి రమణారెడ్డి ఎంఆర్ఎఫ్ సహకారముతో నిర్వహించి భక్తులకు దర్శనమిచ్చారు. పూజా అధికారాలు అనంతరం భక్తులకు తదుపరి అన్న ప్రసాదకార్యక్రమం నిర్వహించడం జరిగినది, అన్న ప్రసాదకైంకర్యం నిర్వహించిన వారు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, తదుపరి బండలాగు పోటీలు నిర్వహించడం జరిగినది పొద్దుటూరు పట్టణానికి చెందిన మార్తల వెంకటసుబ్బారెడ్డి గారి ఎద్లుకు మొదటి బహుమతి రూ.50116 వేలు, లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రెండవ బహుమతి రూ.30116 వేలు, వేంపల్లి పసుపులేటి రమణయ్యకు మూడవ బహుమతి రూ. 20116 వేలు, నాల్గవ పోతిరెడ్డి పల్లె సుబ్బారెడ్డి రూ.10116 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు వల్లెరవారి పల్లె గ్రామ ప్రజలు యూత్ పాల్గొన్నారు.



## కోడి పందెం రాయుళ్ళు అరెస్ట్

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** కోడిపందెం ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు.సీఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని రాచినాయపల్లి సమీపంలో కోడిపందెలు ఆడుతున్నారని సమాచారం మేరకు సిబ్బందితో ఆ ప్రాంతంలో దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 4400 నగదు, రెండు కోడి పుంజులను స్వాదినం చేసుకునట్లు తెలిపారు.

# గజ వాహనంపై చెన్నకేశవ స్వామి

### వైభవంగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు - పాల్గొన్న దేవాదాయ శాఖ సహాయ కమిషనర్





**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వెల్లాల బ్రహ్మోత్సవాలలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి గజవాహనంపై మంగళవారం రాత్రి భక్తులకు దర్శనమిచ్చారు స్వామి వారి వాహన సేవను ఆలయ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు ఈ బ్రహ్మోత్సవాల్లో వాహన సేవలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు ఆరవ రోజు. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి పల్లకి సేవ రాత్రి గజ వాహన సేవలు జరిగాయి జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ వెల్లాల పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు స్వామివారి వాహన సేవలు బుధవారం జరిగే స్వామివారి రథోత్సవ వివరాలను బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కెవి రమణను వివరాలు అడిగి తెలుసుకున్నారు సహాయ కమిషనర్ ఈవో శ్రీ చెన్నకేశవ సంజీవరాయస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి పల్లకిని మోశారు ప్రొద్దుటూరు రూరల్ సీఐ బాల మద్దిలేటిఎస్ఐ వెంకటరమణ స్వామివారిని దర్శించుకుని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు గత రాత్రి పొద్దుపోయేంతవరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవ స్వామి గరుడవాహనంపై గంగా పార్వతీ సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి నంది వాహన ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి ఆలయం గాలిగోపురం విద్యుత్ కాంతులతో విరాజిల్లుతోంది.

# విజయవంతమైన "గిరిప్రదక్షణ"

### భక్తులకు మెరుగైన వసతులు – పుష్పగిరి ప్రదక్షణ వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి భారవి

**వల్లూరు, మేజర్‌న్యూస్:** పౌర్ణమి సందర్భంగా పుష్పగిరి పుణ్యక్షేత్రంలో నిర్వహించిన గిరిప్రదక్షిణ విజయవంతమైందని భక్తుల వసతులకు అనుమతులు వచ్చాయని శ్రీ పుష్పగిరి తీర్థ యాత్ర ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి భారవి అన్నారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పౌర్ణమి జరిగే గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తులు పాదరాయి వద్ద నుంచే చేసుకోవచ్చునని జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ఈవో శ్రీనివాసులు చెప్పారని తెలిపారు వారు ఇరువురు వచ్చి పాదరాయ వద్ద భక్తుల సమక్షంలో టెంకాయ కొట్టి పూజలు చేశారన్నారు, మహిళా భక్తుల సౌకర్యార్థం టాయిలెట్స్ వాష్ రూములు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వాలని అసిస్టెంట్ కమిషనర్ ఈవోను సమితి సభ్యులు కోరడం జరిగిందన్నారు, వారి వెంటనే స్థలాన్ని చూపించడం జరిగిందని వీటిని నిర్మాణాలను గిరి ప్రదక్షణ సమితి ఆధ్వర్యంలో చేపడతామన్నారు, ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, కొండ చుట్టూ రెండు వేల మొక్కలు నాటడం పుష్పగిరి ప్రదక్షణ ప్రచారాన్ని క్షేత్ర విశిష్టతను వేయి గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వివరించడం నది పరివాహక ప్రాంతంలో ఉన్న కంప చెట్లను మొత్తం తొలగించడం నది తీరంలో ఆధ్యాత్మిక శోభనం ప్రతిబింబించే



విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ గాంధీ, సునీల్ వరప్రసాద్ రాఘవేంద్ర వర్మ భాస్కర రమేషు, యువ రచయిత శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్



**వల్లూరు, మేజర్‌న్యూస్:** వచ్చే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పకృతి వ్యవసాయం యాక్షన్ ప్లాన్‌ను దుర్గాయపల్లె గ్రామపంచాయతి పరిధిలోని పాపాగ్ని నగర్‌లో మంగళవారం పకృతి వ్యవసాయం జిల్లా అధికారి ఎస్ వి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు, ఈ యాక్షన్ ప్లాన్ కి సంబంధించి వివరాలను తెలిపారు, ప్రతి రైతు పకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి పురుగు మందుల రహిత పంటలను సాగుచ్చేయాలన్నారు, పకృతి వ్యవసాయంలో విజయం సాధించిన రైతులకు సన్మానం చేశారు, ఈ సందర్భంగా వారి అనుభవాలను తెలియజేశారు పకృతి వ్యవసాయం విధానాల పై స్లోగన్స్ తో ర్యాలీ నిర్వహించారు, నవధాన్యాల విత్తనాల కిట్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం వసంతకుమారి, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం తోకలపల్లె గ్రామానికి చెందిన బత్తల వెంకట అనుష వయస్సు 23 సం"లు ఈనెల 12వ తేదీ సోమవారం సాయంత్రం తన భర్త తో చిన్న చిన్న గొడవల వలన జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో సూపర్ వాస్మాల్ తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే ఆమెను పోరుమామిల్ల షెనాయ్ ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ రాత్రిమృతి చెందింది. బుధవారం పోరుమామిళ్ల మండలం సుంకేసుల పల్లె గ్రామానికి చెందిన మృతురాలి తండ్రి బైరిశెట్టి రాములు పిర్యాదు మేరకు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఆరు మంది జూదరులు అరెస్టు

### రూ 6,500 వేలు నగదు స్వాధీనం – ఎస్సై పెద్ద ఓబన్న

**వల్లూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెరువు కింద పల్లి సమీపంలోని కంపచట్లలో జూదమాడుతున్న ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న మంగళవారం తెలిపారు, వారి వద్ద నుండి రూ. 6,500 వేలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు, మట్కా మంగతయ్ జూదం లాంటివి చట్టరీత్యా నేరం అన్నారు, ఇలాంటి వాటికి బానిసలు కాకూడదని తెలిపారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



కలసపాడు: మేజర్ న్యూస్: మండలంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం కలసపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ కలస పాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీలో జరుగు తున్న ఉపాధి హామీ పథకం పని చేస్తున్న కూలీల స్థితి గతుల పై ఆరాతీశారు, ఎంపీడీవో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయడంలో ప్రభుత్వ నిబంధన ప్రకారం అమలు జరుగుతున్న విధానం పై అవగాహన కలిగి ఉండాలని, ఎండ వేడిమి నుండి తప్పించుకుని ఉపాధి కూలీలు చేస్తున్న పని గమనిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విని వారికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉదయం పనికి వెళ్లి తిరిగీ ఎండ వేడిమి నుండి తప్పించుకుని ఉపాధి హామీ పథకం క్రింద ఇవ్వబడిన పనులు చేస్తూ ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కూలీలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె టెక్నికల్ అసిస్టెంట్ కు ఏపీఓకు తెలిపారు. ఉపాధి కూలీలు ఉదయం 6 గంటలకు వచ్చి 10.30 వరకు పనిచేయవలసిం దిగా కోరడమైనది ప్రభుత్వము ఆవరేజ్ రేటు 307, టెక్నికల్ అసిస్టెంట్స్ ఇచ్చిన కొలతల మేరకు పనిచేసిన యెడల 307 రూపా యలు కూలి పడుతుందాని కూలీలకు తెలిపినారుచేస్తున్నపనికి తగిన కూలి డబ్బు లు వస్తున్నాయా? అని కూలిలను అడిగితెలుసుకున్నారు. కూలీల సమస్యల పై అవగాహన కల్పించి ఉపాధి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం మస్టర్లు వెరిఫికేషన్ చేశారు. తాగునీరు, నీడ కూలీలకు రావణా తదితర విషయాలపై దృష్టి పీల్డ్ అసిసెంట్ లు, టెక్నికల్ అసిస్టెంట్ ఏపీఓ లు కూలీల పట్ల శ్రద్ధ చూపడంలో నిర్లక్ష్యంగా ఉంటే. సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్ డీసి గోవిందరెడ్డి ఫీల్డ్ అసిస్టెంటు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు

# దొంగతనాల అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు

## మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్



బద్వేల్ టౌన్ మెజర్ న్యూస్ స్థాని క బద్వేల్ పట్టణంలో మంగళవారం బద్వేలు పోలీస్ స్టేషన్ ఆవరణంలోని బద్వేలు రూరల్ కార్యాలయంలో మైదుకూరు సబ్ డివి జనల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ మైదు కూరు సబ్ డివిజన్ పరిధి లోని బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్, బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్, అట్లూరు, కోడూరు, పోరుమామిళ్ల, కలస పాడు, కాశినాయన పోలీస్ స్టేషన్ అధికారు లకు, క్రైమ్ మీటింగ్ నిర్వహించరు ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దొంగతనా లు అరికట్టేం దుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పూర్వ కేసుల స్థితిగతులపై ఇటివల జరిగిన ముఖ్య మైన క్రైమ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. ఇటీ వల చోటుచేసు కున్న ఘటనలపై అధికారు లు సమగ్రంగా చర్చించారు. పెరుగు తున్న చోరీలు, దొంగ తనాల నివారణకు తీసుకో వాల్సిన చర్యలపై, పోలీస్ స్టేషన్‌ల పనితీరుపై సమీక్ష, నిర్వహించారు ప్రజలతో సంబంధా లు మెరుగు పర్చేందుకు కమ్యూనిటీ పోలీ సింగ్ పెంపుదల. గురించి, అధికారులు, సిబ్బంది నేర నిరోధానికి చురుగ్గా పని చేయాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

# బిజెపి తిరంగా యాత్ర హాస్యాస్పదం

## భద్రతా వైఫల్యానికి గాను దేశ ప్రజలకు బిజెపి క్షమాపణ చెప్పాలి : తులసి రెడ్డి




వేంపల్లె, మేజర్ న్యూస్: ఆపరేషన్ సిందూర్ విజయవం తం అయ్యేటందుకు మోడీ నాయకత్వ పటిమ అని చెప్పేందుకు తిరం గా యాత్రను మే 13 నుండి 23 వరకు నిర్వహించాలని బిజెపి నిర్ణయించడం హాస్యాస్పదం. తిరంగా యాత్రకు ముందు బిజెపి నాయకులు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. గత నెల 22 వ తేదీన పహల్గాం పర్యాటక కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది వుండి వుంటే ఉగ్ర వాదులు అమాయక పర్యాటకుల పై దాడి చేసేవారు కాదు, 26 మంది పర్యాటకులు చనిపోయి వుండేవారు కాదు, వారి భార్యల నుదుటి సిందూరం పోయి వుండేది కాదు, ఆపరేషన్ సిందూర్ అవసరం వుండేది కాదు.కేంద్ర ప్రభుత్వం కూడా అఖిల పక్ష సమావేశం లో భద్రతా వైఫల్యాన్ని ఒప్పుకుంది. భద్రతా వైఫల్యానికి గాను బిజెపి దేశ ప్రజలకు,పహల్గాం ఉగ్రవాద దాడిలో మరణించిన 26మంది కుటుంబ సభ్యులకు, ఆపరేషన్ సిందూరు లో చనిపోయిన మురళీ నాయక్ తో సహా మిగతా సైనికుల కుటుంబాలకు క్షమాపణ చెప్పాలి. పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఎవరు? ఎంతమంది? పట్టుకున్నారా? మట్టుపెట్టారా? దాడి జరిగి 22 రోజులైనా పై వివరాలు దేశ ప్రజలకు తెలియడం లేదు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. పహల్గాం దాడులు,ఆపరేషన్ సిందూర్ తదితర అంశా లపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యేందుకు ప్రధాన కారణం బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు 2005 లో భారత నావికా దళంలో, 2007 లో భారత సైన్యం లో బ్రహ్మోస్ ను చేర్చడం గమనార్హం.

# వీధి వ్యాపారుల విక్రయదారులను గుర్తించండి



యర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: యర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలో ఉండే వీధి విక్రయాల వ్యాపారులను గుర్తించి సర్వే చేయుటకు మున్సిపాలిటీలో వీధి వ్యాపారుల కమిటీ ఏర్పాటు చేయడం జరుగు తుందని యర్రగుంట్ల మున్సిపల్ కమీషనర్ శేషఫణి అన్నారు. మంగళ వారం మున్సిపల్ కమీషనర్ చాంబర్ లో మెప్మా సిబ్బంది తో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులను సర్వే చేసి యాప్ నందు నమోదు చేయుటకు రేపటి నుండి అనగా 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు సర్వే కార్యక్రమం నిర్వహించ బడున్నారు. పట్టణ పరిధిలోని వీధి వ్యాపా రులు సర్వే కొరకు వచ్చు మున్సిపల్ సిబ్బం దితో సహకరించి వారు కోరిన సమాచార మును అందించవలసినదిగా, సహకరించ వలసిం దిగా ఆయన కోరారు. మెప్మా సిబ్బం ది తో ప్లానింగ్ సెక్రటరీ, వెల్ఫేర్ సెక్రటరీలతో ఆర్పిలతో కలిసి బృందంగా ఏర్పాటు చేయ డం జరిగినది. కార్యక్రమంలో మెప్మా టిఎం సి నాగేంద్ర , సిఓలు హరిత, వసంత రెడ్డి లతోపాటు ఆర్పీలు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులు సురక్షంగా చేరుకోవాలని ప్రార్థనలు



పులివెందుల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ నుండి 395 మంది ముస్లిం సోదరులు హజ్ యాత్రకు బెంగళూరు విమానాశ్రా యం నుండి వెళ్లే సందర్భంగా ప్రభుత్వ మైనార్టీ సలహా దారులు గౌ షరీఫ్ ఏపీ హజ్ కమిటీ చెర్మెన్ హస్సన్ భాషా , రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా ఏపీ హజ్ కమిటీ డైరెక్టర్లు కలిసి మంగళవారం పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణ సౌకర్యాలు వారి అల్పాహార విషయాలు అన్ని క్షుణ్ణం గా పరిశీలించి మధ్యాహ్నం భోజన వసతి సందర్భంగా వారితో పాటు కలిసి అల్పాహారం కలిసి భుజించారు. అనంతరం మక్కా యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులు అల్లాహ్ దీవెనలతో సురక్షితంగా మక్కా చేరాలని సలహా దారులు షరీఫ్ మత పెద్దలు హజ్ కమిటీ సభ్యుల తో కలిసి హజ్ భవనం నందు ఉన్న మాజిద్ లో ప్రార్ధన చేసి ప్రయా ణికులకు ప్రయాణంలో తినే తిను బండరాలను పంపిణి చేసారు. అనంతరం బెంగళూర్ హజ్ భవనం నుండి బెంగళూరు ఎయిర్ పోర్ట్ వరకు తీసుకువెళ్ళు బస్సు లను సాయంత్రం వేల 6 గంటలకు జెండా ఊపి ప్రారంభించారు .

# ఒకరికి జైలు శిక్ష, మరొకరికి జరిమానా

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో మంగళవారం బద్వేల్ ఏజెసిజె కోర్టు జడ్జి ముఖేష్ కుమార్ ఒకరికి పది రోజులు జైలు శిక్ష, మరొకరికి దాదాపు పదివేల రూపాయల వరకు జరిమానా విధించినట్లు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

# కృష్ణమ్మను ఫోన్‌లో పరామర్శించిన వైయస్ జగన్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మహిళా ఆర్థిక కార్పొరేషన్ చైర్ పర్సన్ కృష్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో చేరడం జరిగింది. అప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ ఆసుపత్రిలో కృష్ణమ్మను పరామ ర్శించిన విషయం అందరికీ తెలిసిందే. అనంతరం ఆమె ఆరోగ్య రీత్యా కోలుకొని హైదరాబాదులోని తన కుమారుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్ ద్వారా కృష్ణమ్మతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు గురించి ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆయన చెప్పినట్లు సమాచారం. అనంతరం వైయస్ జగన్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ త్వరలో మిమ్మల్ని కలుస్తానని చెప్పడం జరిగింది.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలి : డిఎస్పి పూతి భావన




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని డిఎస్పి పూతి భావన తెలిపారు. కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు ప్రొద్దుటూరు రూరల్ కాబట్టి పోలీస్ స్టేషన్ పరిధి లోని కామనూరు గ్రామంలో సోమవారం రాత్రి పోలీస్ కళా జాతర బృందం వారిచే మేలుకొలుపు ప్రోగ్రాం నిర్వహించి గ్రామంలోని ప్రజలు ఫ్యాక్షన్ కు దూరంగా ఉండాలని మరియు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వారిని సరైన మార్గంలో నడిపించాలని కళాజాతర బృందం వారిచే నాట్య ప్రదర్శన ప్రదర్శించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడమైనది, ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు డిఎస్పి పూతి భావన, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల మద్దిలేటి, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అరుణ్ రెడ్డి, ఫ్యాక్షన్ జోన్ సిఐ రియాజ్ అహ్మద్, ట్రైనీ డిఎస్పి భవాని మరియు కళాబృందం వారు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నిర్మూలనకు మ్యాజిక్ మంచి అస్త్రం

### వేసవి వినోదంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి బాల బయన్న

కడప సిటీ మేజర్ న్యూస్ కడప నగరంలో స్థానిక మున్సిపల్ హైస్కూల్ నందు కడప బాలోత్సవం13 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి వినోదం మంగళవారం మూఢనమ్మకాలపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాలబయన్న ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు మ్యాజిక్ లాజిక్ కార్యక్రమం ద్వారా అనేక మ్యాజిక్కులు చేసి దాని వెనుక ఉన్న లాజిక్ గుట్టు విప్పి చెప్పారు మూఢనమ్మకాల నిర్మూలనకు మ్యాజిక్ ఒక మంచి అస్త్రం అన్నారు. ఈ మ్యాజిక్‌లనే కొంతమంది కనకట్టు విద్య మాయలు మహత్యాలు అని ప్రచారం చేస్తూ మాయమాటలు చెప్పి ప్రజల ధనమాన ప్రాణాలు దోసుకుంటున్నారని అలాంటి వారి ఆట కట్టించాలంటే విద్యార్థులు ఇటువంటి మ్యాజికులు తెలుసుకోవడం అవసరమన్నారు నేటి సమాజంలో పాలకులు మూఢనమ్మకాలను పెంచి పోషించే విధంగా ఉన్నారని ఆయన తెలిపారు. శాస్త్రీయ ఆలోచనలను సైన్సును విద్యార్థులు తెలుసుకోవాలని అప్పుడే ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వం నేర్చుకుంటారని ఆయన తెలిపారు. మోడల్ నమ్మకాల నిర్మూలనకు చట్టాలు ఉన్నా ఆచరణలో అమలు కాలేదని



ఆయన అన్నారు. అందుకని జన విజ్ఞాన వేదిక ప్రతి విద్యార్థికీ మ్యాజిక్ లో మెలకువలు తెలుసుకుని ఉండాలనే ఉద్దేశంతో పిల్లలకు అనేక మ్యాజిక్ లాజిక్ నేర్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు అనేక మ్యాజిక్కులు నేర్పించి వారి చేత ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో జెవివే సీనియర్ నాయకులు పి వెంకటేశ్వర్లు. ఎస్ సునీత వై అరుణ కృప పెద్ద ఎత్తున పిల్లలు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి : తహసీల్దార్ సరస్వతీ

చెన్నూరు మేజర్ న్యూస్: నూతన రేషన్ కార్డుల కొరకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సరస్వతీ తెలిపారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డులకు సంబంధిత సేవలు ప్రారంభించడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు లేని నిరుపేదలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఈ సేవలు ఈనెల ఏడో తేదీ నుంచి ఆన్లైన్ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు సంబంధించి పలు సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ప్రధానంగా నూతన రేషన్ కార్డు,రేషన్ కార్డు ఉండి మిగిలిన సభ్యులను కార్డులో చేర్చుకునేందుకు, కుటుంబంలో వివాహమై ఒకే రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులను వేరే




కుటుంబంగా మార్చుటకు,రేషన్ కార్డులో వ్యక్తుల తొలగింపు, చిరునామా మార్పులు, తప్పులు సవరించుట, రేషన్ కార్డ్ సరెండర్ తదితర అన్ని సేవలు పొందుటకు ప్రభుత్వం అర్హులైన వారు ఆయా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. కావున అర్హత కలిగిన లబ్ధిదారులు రేషన్ కార్డు సేవలకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

## వీరమరణం పొందిన సైనికులకు ఆత్మలకు శాంతి కలగాలని ప్రత్యేక పూజలు




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు సైనికుల దైవ బలం, వీర మరణం పొందిన సైనికులకు ఆత్మ శాంతి కలగాలని షష్ఠ షణ్ముఖ క్షేత్రాలలో పూజలు చేయాలని సూచించడంతో రైల్వే కోడూరు శాసన సభ్యులు ఆరవ శ్రీధర్ సారధ్యంలో షష్ఠ షణ్ముఖ క్షేత్రాలలో ఒకటైన తమిళనాడులోని మధురై జిల్లాలోని టపలమధిర చోళయ్ దేవాలయంలో మంగళవారం సీనియర్ నాయకులు గడికుల రమణతో పాటు జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం దేశ క్షేమం కొరకు పాటుపడే వ్యక్తులలో మొదటిగా నరేంద్ర మోడీ అయితే రెండో వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. పవన్ కళ్యాణ్ గ్రామీణ శాఖ మంత్రి బాధ్యతలు చేపడుతూనే స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇంతవరకు సాధించిన అభివృద్ధి పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టి అనంతరం గ్రామాలు పట్టు కొమ్మలుగా మారాయి అన్నారు. అనంతరం ఇటీవల మరణించిన మురళి నాయక్, అమరులైన సైనికులకు జోహార్ అంటూ నినాదాలు చేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేనకులు గోపి, సిద్దు, ఉంగరాల విజయ, కమలాపురం రాము, నరేష్, పాల్గొన్నారు.

## గ్రంథాలయం సమ్మర్ క్యాంపులో స్పోకెన్ ఇంగ్లీష్

### జిల్లాఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత గంగయ్య

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ విద్యార్థులువ్యాకరణం పై పట్టు సాధిస్తే ఇంగ్లీషులో సులభంగా మాట్లాడగలరని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గంగ య్య అన్నారు. లైబ్రేరియన్ ఆఫ్రిది, జెవివి నాయకులు దాదాపీర్‌ల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పోరుమామిళ్ల గ్రంథాల యంలో స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు జరుగుతున్నాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గంగయ్య సూచనలు పాటిస్తూ ఇంగ్లీష్ మాట్లా డటం సాధన చేస్తున్నారు. రిసోర్స్ పర్సన్ గంగయ్య విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ ఇంగ్లీష్ భాష పై ఎలా పట్టు సాధించాలో మెలకువలు నేర్పుతున్నారు. ఇంగ్లీష్ భాషలో అనర్గళంగా మాట్లాడటం, రాయడం సాధన చేస్తే మిగతా సబ్జెక్టులపై కూడా పట్టు సాధించవచ్చునన్నారు. లైబ్రేరి యన్ ఆఫ్రిది, జెవివి నాయకులు దాదాపీర్ మాట్లాడుతూ పోరుమామిళ్ల గ్రంథాల యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపు ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాల యంలో విద్యార్థులకు అందుబాటులో పలు రకాల కథల పుస్తకాలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు,



దిన, వార పత్రికలు తదితర పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠ కులు ఖాజావలి, రంగనాయకులు, సంజీవరెడ్డి, బాష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సుజల స్రవంతి ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన జయభరత్ రెడ్డి




సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం గ్రామపంచాయతీ లోని నిడిల్ల గ్రామంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకంను ప్రారంభించిన తొండూరు మండల పరిశీలకుడు, సీనియర్ నేత మారెడ్డి జయభరత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం దాహంతో వున్నవారికి దాహాన్ని తీర్చడం ఒక మంచి పద్ధతి ప్రతి పేదవానికి మరియు తాగునీరు సరిగా అందనటు వంటి ప్రతి ప్రాంతానికి వారి దాహాన్ని తీర్చడానికి అమలు చేసిన ఈ పథకం ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుంది. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఇలా ఎన్నో పథకాలు ప్రవేశౌఎడుతున్నారు ప్రజల కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు గెస్ట్ ప్యాకల్టీకి 110 జీవో అమలు చేయాలి



వేంపల్లె,మేజర్ న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని అన్ని ట్రిపుల్ ఐటీల్లో కాంట్రాక్టు గెస్ట్ ప్యాకల్టీగా పని చేస్తున్న ఉద్యోగులకు 110 జీవోను అమలు చేయాలని కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుసేన్ కోరారు. మంగళవారం మండలంలోని ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తాను కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగులు 110 జీవోను అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుసేన్ మాట్లాడుతూ ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో 2018 నుండి పని చేస్తున్న కాంట్రాక్టు గెస్ట్ ప్యాకల్టీకి జీవో 110 అమలు చేయక పోవడం వలన జీతాలు తక్కువగా వస్తున్నట్లు చెప్పారు. 110 జీవోను అమలు చేసి 2018 నుండి ఇప్పటి వరకు కాంట్రాక్టు గెస్ట్ ప్యాకల్టీలకు సర్వీసు కలపాలని కోరారు. అలాగే సర్వీసు బట్టి రావాల్సిన రూ 40 వేలు జీతాలను ఇవ్వాలని కోరారు. కాంట్రాక్టు గెస్ట్ ప్యాకల్టీల సమస్యను పరిష్కరించాలని ఎన్నో సార్లు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు పట్టించుకోక పోవడం దారుణమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకొనేందుకు జూన్ 11,12,13 తేదిల్లో ఆయా ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇడుపులపాయ, ఒంగోలు, నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీలు అందరూ కలిసి నూజివీడు ట్రిపుల్ ఐటీలో సమ్మె నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమ్మె నోటీసును ఇడుపులపాయ డైరెక్టర్ కు అందజేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై విత్తన గొర్రు పంపిణీ



చెన్నూరు మేజర్ న్యూస్: రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న వ్యవసాయ పరికరాల్లో భాగంగా 9 వరసల విత్తన గొర్రును మంగళవారం మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి రైతుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ యంత్ర పరికరాల్లో భాగంగా 80శాతం సబ్సిడీతో డ్రోన్ పరికరం అందు బాటులో ఉందన్నారు. డ్రోన్ కావాల్సిన రైతులు గ్రూప్ గా ఏర్పడి ప్రభుత్వ సబ్సిడీ పోను రైతుల వాటా చెల్లించి డ్రోన్ పరికరాన్ని పొందాలన్నారు. కావున అర్హత కలిగిన రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించాలన్నారు.

# ఎన్టీఆర్ గృహ కాలనీ వసతులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్ : ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ కాలనీ లో గృహాలలో మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ శేషఫణితో కలిసి ఎన్టీఆర్ కాలనీలోని జరుగుతున్న గ్రావెల్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో ఎన్టీఆర్ గృహ సముదాయం కాలనీకి డిఎంఎఫ్ ఫండ్ కింద రూ. 2 కోట్ల నిధులు తాగునీటి సౌక ర్యం కొరకు మంజూరు చేయించారన్నారు. కాలనీలో గ్రావెల్ రోడ్డు నిర్మాణం కొరకు మున్సిపల్ జనరల్ ఫండ్ కింద రూ. 40 లక్షలు గ్రావెల్ రోడ్లు వేస్తున్నామన్నారు. కాలనీలో అన్ని మూలిక సదుపాయాలను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందజేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

# కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం

## పులివెందుల కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పులివెందుల సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నెల అధికంగా కరెంటు బిల్లులను వేసి ప్రభుత్వం ప్రజల నుండి వసూలు చేస్తున్నదని చెప్పారు. రకరకాల పేర్లతో కరెంటు బిల్లుల్లో ఫీజులను వసూలు చేయడం దుర్మగమని చెప్పారు. ఎన్నికలకు ముందు విద్యుత్తు చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలను పెంచడం జరిగిందని చెప్పారు. విద్యుత్ చార్జీలను చూస్తేనే ప్రజలకు షాక్ కొట్టుతున్నదని చెప్పారు. రకరకాల పేర్లతో వేస్తున్న విద్యుత్తు చార్జీలను తొలగించి ప్రజల కు ఆర్థిక భారం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజలపై ఎక్కువగా కరెంటు భారం పడు తున్నదని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నేరవేర్చాలని డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీలో వీధి వ్యాపారుల కమిటీ ఏర్పాటు





పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పురపాలక సంఘ పరిధిలో ఉండే వీధి వ్యాపారులను గుర్తించి సర్వే చేయుటకు పులివెందుల మున్సిపాలిటీలో వీధి వ్యాపారుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది అందులో భాగంగా పులివెందులపు రపాలక కార్యాలయంలోని సభా భవనం నందు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాముడు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులను సర్వే చేసి యాప్ నందు నమోదు చేయుటకు రేపటి నుండి అనగా 13.5 20 25 తేదీ నుండి 18 5 20 25 వరకు సర్వే కార్యక్రమము నిర్వహించబడును. కావున పట్టణ పరిధిలోని వీధి వ్యాపారులు సర్వే కొరకు వచ్చు మున్సిపల్ సిబ్బందితో సహకరించి వారు కోరిన సమాచారమును అందించవలసినదిగా, సహకరించవలసిందిగా కోరడమైనది. మరియుమెప్మా సిబ్బందితో ప్లానింగ్ సెక్రటరీ మరియు వెల్ఫేర్ సెక్రటరీలతో మరియు ఆర్పి లతో కలిసి టీములు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ సి ఎం ఎం హరి, సి ఓ లు రామాంజనేయులు నాగలక్ష్మి మరియు వెల్ఫేర్ సెక్రటరీలు, ప్లానింగ్ సెక్రటరీలు ఆర్పీలు పాల్గొన్నారు

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు






యర్రగుంట్ల మేజర్ న్యూస్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ అందులో భాగంగా మంగళవారం జేవివి సభ్యులు డా??వి.పవన్ కుమార్ రెడ్డి పిల్లలకి పుస్తక పఠనం ఆవశ్యకత గురించి తెలియజేశారు . ఆన్ ఫ్రాంక్ ఓ బాలిక డైరీ పుస్తకాన్ని పరిచయం చేసారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో రహస్య జీవనం గడుపుతూ, తన ఆలోచనల్ని, భావాల్ని దినచర్య (డైరీ) రూపంలో రికార్డు చేసింది. యుద్ధంలో తను, తన కుటుంబ సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. ఈ కుటుంబానికి దగ్గరగా, సహాయకుడిగా ఉన్న వ్యక్తి ద్వారా ఈ పుస్తకం వెలుగు చూసింది. దాదాపుగా ప్రపంచ భాషల్లోకి అనువాదం అయిన గొప్ప పుస్తకంగా నిలిచింది. ఈ డైరీ రచన వల్ల చిన్నారి ఆన్ ఫ్రాంక్ ప్రతి తరానికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తోంది. ఇదీ పుస్తకం యొక్క గొప్పతనం అని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అసిస్టెంట్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పందుల పెంపకాన్ని వారికి కేటాయించే స్థలంలోనే చేపట్టాలి : మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలోని బద్వేలు పురపాలక సంఘ పరిధిలో నివసించు పందుల యజమానులలతో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పందుల పెంపకాన్ని వారికి కేటాయించిన స్థలంలో మాత్రమే నిర్వహించాలని తెలిపారు ప్రభుత్వము ఉత్తర్వులు జీ.వో.ఆర్.నెం. 323 తేది: 26.04.2017 మేరకు బద్వేలు మునిసిపాలిటీలో పిగ్ మెనేస్ మానిటరింగ్ కమిటీ ప్రభుత్వ ఆదేశాల మేరకు పందులను పట్టణ వెలుపల పెంచుకునే విధంగా స్థలం కేటాయిస్తామని సూచించగా అందుకు పందుల యజమానులు కూడా అంగీకరించడం జరిగింది. ఈ సమావేశం నకు కమిటీ చైర్మన్ , కన్వీనర్ మరియు సభ్యులు అయినటువంటి మునిసిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి,మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి గోపవరం తహాశీల్దార్ త్రిభువన్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగభూషణం ,బద్వేల్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, పట్టణ సబ్ఇన్స్పెక్టర్ జయరామిరెడ్డి, గాంధీనగర్ పీహెచ్ సి శరత్ చంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ రమణయ్య మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# రాయలసీమ సాగునీటి సాధన సమితి జమ్మలమడుగు డివిజన్ కార్యదర్శిగా వి. చిన్న ఓబులేసు నియామకం



జమ్మలమడుగు మేజర్ న్యూస్: రాయలసీమ సాగునీటి సాధన సమితి మరియు రాయలసీమ ప్రజా సంఘాల సమన్వయ వేదిక జమ్మలమడుగు డివిజన్ కార్యదర్శిగా వి.చిన్న ఓబులేసును నియ మించడం జరిగిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న ఓబులేసు గతంలో రాయలసీమ ఉద్య మంలో చురుగ్గా క్రియా శీలక పాత్ర పోషించడం జరిగిందనీ, రాయలసీమ అభివృద్ధి కోసం రాయల సీమ విద్యార్థి, యువజన ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వాలపై తన గొంతును వినిపించడం జరిగిందని చెప్పారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని జమ్మలమడుగు డివిజన్ కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా ఎన్నికైన వి.చిన్న ఓబులేసు మాట్లాడుతూ పాల కుల వివక్ష రాయలసీమకు పెనుశాపంగా మారిందని నూతన కార్య దర్శికి ఎన్నికైన చిన్న ఓబులేసు ఆవేదన చెందారు. రాయల సీమలో మరమత్తులకు నోచుకోక ఉన్న ప్రాజెక్టులు అదేవిధంగా వీడి కింద ఉన్న పంట కాలువల మరమ్మత్తుల కోసం 1500 కోట్లు ఖర్చు పెడితే వచ్చే కరీఫ్ సీజన్‌కు 10 లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చు అని తద్వారా ప్రతి సంవత్సరం వ్యవసాయ ఉత్పాదనలో పది వేల కోట్ల రూపాయలు ఆదాయాన్ని సృష్టించవచ్చని రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక రూపాలుగా ప్రభుత్వానికి నివేదించిన పాలకుల్లో చలనం రావడం లేదని వారు విమర్శించారు రాయలసీమ ఉద్యమం పట్ల మరియు రాయలసీమ విద్యార్థి,యువజన ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం మరియు రాయలసీమ సాగునీటి, త్రాగు నీటి ప్రాజెక్టులు కోసం జమ్మలమడుగు డివిజన్ కేంద్రంగా క్రియాశీలకంగా వ్యవహరిస్తారని చెప్పడం జరిగింది.

# బాలికలు మహిళల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం



పులివెందుల మేజర్ న్యూస్ కిశోర బాలికల వేసవి శిక్షణ శిబిరం లో భాగంగా మంగళవారం నల్లపురెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ లత ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు వారి హక్కుల గురించి ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా పిల్లలకు ఉన్న నాలుగు హక్కుల గురించి జీవించే హక్కు సంరక్షణ హక్కు వారికి కావలసినవి నిర్ణయాలు తీసుకునే హక్కు భావోద్వేగ,మానసిక,శారీరక వికాసం చెందే హక్కు వీటి గురించి కిశోర బాలికలకు వివరంగా చెప్పడం జరిగింది. అలాగే అక్రమ రవాణా చైల్డ్ లేబర్ బానిసత్వం వెట్టి చాకిరి మొదలగు విషయాల గురించి చెప్పారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మాబున్ని అంగన్వాడి కార్యకర్తలు విజయభారతి పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ప్రభుత్వ శాఖల్లో ప్రమోషన్లు కల్పించాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఖాళీగా ఉన్న ప్రభుత్వ శాఖల్లో ప్రమోషన్లు కల్పించాలని గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మస్తాన్ కోరారు. మంగళ వారం ఈ విషయమై ఆయన సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులతో కలిసి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 523 సవరించి ఖాళీగా ఉన్న ప్రభుత్వ శాఖల్లో ప్రమోషన్లు కల్పించాలని, జీవో నెంబర్ 523 2019లో తీసుకురావడం జరిగిందని ఇప్పుడు ఈ జీవోను అమలు చేస్తే వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న కార్యదర్శులకు ఎలాంటి ఉపయోగం లేకపోగా జీవితాంతం వార్డు సచివాలయాల్లో కార్యదర్శులుగా పని చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వార్డు అడ్మిన్ సెక్రటరీలకు పన్నుల వ్యవహారాల్లో అపారమైన అనుభవం ఆరు సంవత్సరాల నుండి ఉందని, కాబట్టి వారిని సబ్ రిజిస్టర్ కార్యాలయాలు మరియు ఇన్కమ్ టాక్స్ శాఖలో ఉపయోగించుకోవచ్చని వివరించారు. డేటా అండ్ ప్రాసెసింగ్ సెక్రటరీలకు ఈ జీవో ద్వారా ప్రమోషన్ కల్పించాల్సి వస్తే అడ్మిన్ సెక్రటరీగా అవకాశం ఇస్తారని దీనివల్ల వారికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. వార్డులో పనిచేస్తున్న సంక్షేమ కార్యదర్శులకు అన్ని సంక్షేమ శాఖలో ప్రమోషన్ కల్పించాలని ప్రస్తుతం చేనేత శాఖా అధికారు వారి శాఖకు సంబంధించినటువంటి వర్కును వార్డులో పనిచేస్తున్న గ్రామాల్లో పనిచేస్తున్న సంక్షేమ కార్యదర్శి అప్పగించారని న్యాయబద్ధంగా వీరికి చేనేత శాఖలలో ఖాళీలు భర్తీ చేస్తే వచ్చే నష్టం ఏముందని అన్నారు అదేవిధంగా బీసీ ఎస్సీ ఎస్టి మైనార్టీ శాఖలో పథకాల అమలు చేసింది సంక్షేమ కార్యదర్శి లేనని వారికి సంక్షేమానికి అనుబంధంగా ఉన్న అన్ని శాఖలలో ప్రమోషన్ విషయంలో ఎందుకు అవకాశం కల్పించాలని అన్నారు అనుభవం కలిగినటువంటి వారి సేవలను ఆ శాఖలో ఉపయోగిస్తే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. హౌసింగ్ డిపార్ట్మెంట్లో కాంట్రాక్ట్ బేస్ కింద పని చేస్తున్న వారికి ఏ ఈలుగా అవకాశం ఇవ్వడం అభినందించవలసిన విషయం ఇదే క్రమంలో లక్షలాది మందితో పోటీపడి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లుగా ఉద్యోగం సాధించిన వీరికి కేవలం గ్రేడ్ మాత్రమే మార్చి పదోన్నతి కల్పించాలని కోరారు. ప్రమోషన్ల విషయంలో సమన్యాయ సూత్రం పాటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొంతమందికి 37 వేలకు పైగా పే స్కేల్ తో ప్రమోషన్ ఇవ్వడం ఇంతమందికి ప్రమోషన్ ఛానల్ అసలు లేకుండా పోవడం మరి కొంతమందికి ప్రమోషన్లు ఇచ్చిన ఉపయోగం లేకపోవడం వంటి విషయాలపై సచివాలయ శాఖ మంత్రి దృష్టి సారించి ఉద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్టిపిపికీ భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు న్యాయం చేయండి



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: రాయలసీమ ప్రాంతంలో తలమానికంగా ఉన్న డాక్టర్ ఎం వి ఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణమునకు భూములు కోల్పోయిన భూనిర్వాసీతులకు న్యాయం జరగాలని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం విజయవాడలోని ఏపీ జెన్కో విద్యుత్ సౌధ్ ప్రధాన కార్యాలయంలో ఏపీ జెన్కో ఎండి చక్రధర్‌ను ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి జమ్మలమడుగు నియోజక వర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి భూనిర్వాసీతులతో కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం వలన ఇక్కడ థర్మల్ ప్రాజెక్టు ఎర్పడి అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. భూములు కోల్పోయిన భూ నిర్వాసితులైన రైతులకు థర్మల్ పవర్ ప్రాజెక్టులో సముచిత స్థానం కల్పిస్తూ స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సున్నపురాయపల్లె భూ నిర్వాసితులు మణినాథరెడ్డి రామ్మోహన్ రెడ్డిల తోపాటు ఇతరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా నిత్య కళ్యాణ దేవత మూర్తుల బ్రహ్మోత్సవాలు

## ఎంపీ అవినాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం మండల పరిధిలోని శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వెలిసిన నిత్య కళ్యాణ దేవతామూర్తులు శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సంజీవిని మూలిక సహిత వీరాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నాలుగు రోజులుగా అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈనెల పదవ తేదీ శనివారం నుంచి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో భక్తాదులు విశేష సంఖ్య లో పాల్గొంటున్నారు. రోజు మాడవీధులలో దేవతామూర్తుల ఊరేగింపు ఉత్సవం కనుల పండువగా జరుగుతోంది. కడప పార్లమెంట్ సభ్యులు వైస్ అవినాష్ రెడ్డి, కడప జిల్లా వైసిపి అధ్య క్షులు కమలాపురం మాజీ శాసన సభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ఇతర నాయకులు భారీ సంఖ్యలో భక్తులు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొంటున్నారు. నాలుగు రోజులుగా వేద పండితుల మంత్రాలతో హోమ అర్చనలతో ఆలయ ప్రాంగణం మారు మోగుతోంది. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆలయ ప్రధాన సేవకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆలయ సేవాకర్తలు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం అందించారు. ఆలయ చరిత్రను విశిష్టతను ఆలయ ప్రధాన సేవకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ అవినాష్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భం గా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని దేవతా మూర్తులు ఇక్కడ వెలియడం జిల్లాకే తల మాణిక్య మన్నారు. ఆలయంలో దేవతా మూర్తులకు భక్తిశ్రద్ధలతో పూజా సేవలు నిర్వహింప చేస్తున్న సాయి నాథ్ శర్మ అభినందనీయుడన్నారు. ఆయన వెంట భారీ సంఖ్యలో ప్రజలు ఆలయానికి విచ్చేశారు. గుంటూరు కు చెందిన సలక్షణ ఘనాపాఠి వంశీకృష్ణ ఆయన శిష్య బృందం బ్రహ్మోత్సవ విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ శర్మ, మూల విరాట్ దేవతామూర్తులను పుష్పమాలతో అందంగా అలంకరిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం జరిగే మాడవీధుల ఉత్సవం భక్తులలో భక్తి పార్వస్యాన్ని పెంచుతోంది. రోజు భక్తులకు తీర్థప్రసాదాలు అందిస్తున్నారు. ఆలయానికి వచ్చేసి వేలాది మంది భక్తులకు ప్రతినిత్యం అన్న ప్రసాద వితరణ సేవ మూడు పూటలా చేస్తున్నారు.



# మైనారిటీ బోర్డ్ ఆస్తుల సంరక్షణ కోసం కలిసి పోరాడుదాం




పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ నందు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్ ఆధ్వర్యంలో వక్స్ పరిరక్షణ జేఏసీ ఏర్పాటుకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ పెద్దలు, క్రిస్టియన్ మైనారిటీ మత పెద్దలు మరియు బడుగు బలహీన వర్గాల సంఘ నాయకులు సమావేశం అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజుల కాలంలో ఇనాముగా ఇచ్చిన మతపరమైన ఆస్తులు ప్రళయం వరకు సంబంధిత మతపరమైన శాఖల ఆధీనంలో పరిరక్షించబడాలి అని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ ఆస్తుల సంరక్షణ వక్స్ బోర్డ్ పరిధిలో ఇప్పటివరకు పర్యవేక్షించబడుతున్నాయి. అయితే బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ విద్వేషాలను పెంచుతూ రెచ్చగొట్టే పనులు చేస్తూ ప్రాథమిక హక్కులను హరిస్తూ నల్ల చట్టాలను అమలు చేస్తున్న ధోరణి ప్రజాస్వామ్య దేశంలో ఐక్యత భావాలను హరిస్తున్నదని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏర్పాటుచేసిన రాజ్యాంగంలో నీ ప్రాథమిక హక్కులను హరించే విధంగా బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను ఏర్పాటు చేసి బిల్లులను ప్రవేశపెట్టుతుంటే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో లేరని భారీ ఎత్తున ఉద్యమాలు, ర్యాలీలు, సమావేశాల ద్వారా తమ నిరసన వ్యక్తపరుస్తూ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజల గుండెల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బర్డ్ రాష్ట్ర కమిటీ మెంబర్ ఇషాక్ మౌలానా, జిల్లా జేఏసీ నాయకులు హుసేన్ బాషా (బాబు), మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, హాయ్ గంగాధర్ రెడ్డి,అఖిలపక్ష సంఘ నాయకులు వెంకటరమణ, గఫూర్, చర్చ్ పాస్టర్స్ మృత్యుంజయుడు, ఆనంద్‌రావు, రైతు కవి కొండారెడ్డి, బడుగు బలహీన వర్గాల నాయకులు, ముస్లిం మత పెద్దలు మసీదు ముత్తవళీలు ధర్మపండితులు అబ్దుల్లా మౌలాన,నూరుల్లాహ్ షబ్బీర్ ఖయుం, ఖాదర్‌బాషా, షఫీ, జిలాన్, నూర్‌భాషా సంఘ నాయకులు ఓ రసూల్, బాబు, సర్వలి, పాల్గొన్నారు.

# 22మంది గర్భవతులకు వైద్య పరీక్షలు

## స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ జి. ప్రత్యుష

బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు మంగళవారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమం నిర్వహించారు. , ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బద్వేల్ డాక్టర్ జి. ప్రత్యుష స్త్రీ వ్యాధి నిపుణులు వచ్చి22 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించారు. ఈ ఈ సందర్భంగా డాక్టర్ ప్రత్యుష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహార లోపం రక్తహీనత లేకుండా గర్భిణీ సమయంలో తీసుకొనవలసిన జాగ్రత్తలు సురక్షిత కాన్పులను గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో కష్టతరమైన వారిని గుర్తించి ప్రత్యేక స్కానింగ్ కొరకు పై ఆసుపత్రులకు వైద్య పరీక్షల కొరకు రేఫర్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ బి.వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ కె. చంద్రావతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. వెంకటమ్మహెల్త్ సూపర్వైజర్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య పరీక్షలు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోషక పదార్థాలు తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పులు జరుగుతే జననీ సురక్ష యోజన, శిశు జనని సురక్ష పథకాల 108, 102 వాహనం ద్వారా అందజేయు సేవలను గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమానంతరము గర్భిణీ స్త్రీలందరికి తిప్పన్నపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వారు ఏ. ఎన్. యం, పి. విజయశాంతి, అల్పాహారము ఏర్పాటు చేసి, డాక్టర్ ప్రత్యుష మరియు



డాక్టర్ జె. వినయ కుమార్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి భోజనం అందించడమైనది ఈ కార్యక్రమము ప్రతినెల 9,10 వ తేదీన నిర్వహిస్తామని కాబట్టి ప్రతి గర్భిణీ స్త్రీలు, కష్టతరమైన గర్భిణీ స్త్రీలను గుర్తించి సరైన సమయంలో సరైన వైద్యము పరీక్షలు చేయించుకొని 102,108 సేవలు ఉపయోగించుకోవలసినదిగా వారు పేర్కొనడమైనది. పూర్వస్థ పిండ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరము కావున బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అనే కార్యక్రమమును ప్రజల్లోకి తీసుకొని పోయి బాలికల యొక్క నిష్పత్తి పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని బి వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జై వినయ్‌కుమార్ మెడికల్ ఆఫీసర్ బివెంగయ్య హెల్త్ఎడ్యుకేటర్, కె.చంద్రావతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ, ఏఎన్ఎం లక్ష్మీ దేవి, రమాదేవి, వాణిశ్రీ గంగాదేవి, ప్రాధమీక ఆరోగ్య సిబ్బంది,,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.